రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

సమాజంలో అన్ని వర్గాలకు సముచిత గౌరవం: ఎంపీపీ

క్రిస్మస్ కానుకల పంపిణీలో ఎంపీపీ

కొడంగల్,డిసెంబర్ 23ప్రభాతవార్త సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్క రించుకొని శనివారం పట్టణంలోని గాంధీనగర్ చర్చిలో డీఆర్‌డీఓ పీడీ కృష్ణన్, తహశీల్దార్ విజయ్ కుమార్‌లతో కలసి క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అన్ని వర్గాల సంక్షేమమే ధేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని పేర్కొ న్నారు. క్రిస్మస్ పండుగను శాంతియుతంగా జరుపుకో వాలని ఆయన కోరారు.అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను అందించారు.పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,మాజీ జడ్పీటీసీ భాస్కర్,కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,చర్చీ ఫాస్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి రైతును శాలువా కప్పి సత్కరించిన ఎంపీపీ

రైతును శాలువా కప్పి సత్కరించిన ఎంపీపీ వై.సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, డిసెంబర్ 23, ప్రభాత వార్త: ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ రైతు దినోత్స వం సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి ప్రకృతి రైతు విజయ్ కుమార్‌ను శనివారం శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భూసారాన్ని కాపాడేందుకు ఆవలంభిస్తున్న పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడులు సాధించిన రైతు విజయ్‌కుమార్‌ను సత్కరించినట్లు తెలిపారు.అవుశాపూర్ గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, మండల వ్యవసాయ అధికారి బానీత్, ఏఈవో జగదీశ్ రెడ్డి, ఫిలింసెన్స్‌ఆర్ సభ్యురాలు హైమావతి, నాయకులు మశ్చేందర్ రెడ్డి, రామచందర్, పిట్టల శ్రీశైలం, జీవన్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

సంకల్పానికి వైకల్యం అడ్డు కారాదు

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

దివ్యాంగులకు ట్రై సైకిళ్ళను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి

వికారాబాద్,డిసెంబర్ 23, ప్రభాతవార్త: సంకల్పానికి వైకల్యం అడ్డు కారాదని, అంగవైకల్యంతో కుమిలిపోకుం డా దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి అభివృద్ధి పథం లో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికా రిని లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు చదువులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో రిజర్వేష్ణ కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకొని అభివృ ద్ధి చెందాలన్నారు. అంగవైకల్యంతో మానసిక స్థైర్యాన్ని కోల్పోకుండా మీలో దాగి ఉన్న శక్తిని వెలికి తీసి అన్ని రంగాలలో నైపుణ్యంతో ముందుకు సాగాలని సూచిం చారు. దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా సదరం క్యాంపుల వికారాబాద్, తాండూరు లలో నిర్వహించి అర్హులైన వారందరికీ సర్టిఫికెట్లు అందించడం జరుగు తుందన్నారు. పరిగి శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉత్తమ మాజీ పార్లమెంటేరియన్ జైపాల్‌రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రభు త్వపరంగా లబ్ధి చేకోరే అన్ని పథకాలను అమలు చేయ డం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల లో స్థానిక శాసనసభ్యులు ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించి సమస్యలను పరిష్కరించ న్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన దివ్యాంగులందరికీ సదరం క్యాంపు ల ద్వారా సులువుగా సర్టిఫికెట్లు అందే విధంగా చూస్తా మన్నారు. ప్రస్తుత సమస్యలపై వినతి పత్రం అందజేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. తాండూర్ శాసన సభ్యులు మనో హర్ రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వపరంగా అన్ని విధాల సహకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. దివ్యాం గులమని మానసికంగా కృంగిపోకుండా అందరితో సమానంగా సమాజంలో పోటీపడుతూ అన్ని రంగాల లో అభివృద్ధి చెందాలని అన్నారు. అర్హత మేరకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ల్యాప్ టాప్ లు, ట్రై సైకిల్ లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యా నాయక్, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వస్పుల జంగయ్య, నేతలు

కాంగ్రెస్ గ్యారంటీ స్కీంలను అర్హులకు చేర్చాలి : మల్లురవి

ఆమనగల్లు, డిసెంబర్23, ప్రభాతవార్త: ఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీల స్కీంల హామీలను దశల వారీగా తప్పకుండా అమలు చేస్తుందని టీపీసీసీ ఉపాధ్య క్షుడు మల్లురవి అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి స్థాత్మకంగా మహాలక్ష్మీ, ఆరోగ్య శ్రీ వంటి పథకాలను అమలు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల మన్ననలను పొందారని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో ప్రజారంజక పాలన మొ దలైందని, కాంగ్రేస్ సర్కారు అమలు చేసే పథకాలు ప్రతి అర్హుడికి చేరుతాయని మల్లు ధీమా వ్యక్తం చేశారు. ఆమన గల్లు పట్టణానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, రవిం దర్‌నాయక్, శ్రీనునేత శనివారం గాంధీ భవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నా రు. కాంగ్రేస్ ప్రభుత్వ పథకాలను అర్హులకు చేర్చేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ఈసం ధర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రేస్‌పార్టీ విజయం సాధించడం పట్ల మల్లు రవి హర్షం వ్యక్తం చేసినట్లు జంగయ్య తెలిపారు.

వివేకానందుని ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి

యువజన ఉత్సవాల్లో మాట్లాడుతున్న పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి

వికారాబాద్,డిసెంబర్ 23, ప్రభాతవార్త: స్వామీ వివేకానంద ఆశయాలకు అ నుగుణంగా యువత ముందుకు సాగాలని పరిగి, తాండూరు శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక బ్లాక్ గ్రౌండ్స్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా, యువజన వారోత్సవాల్లో వారు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. యువత శక్తి గొప్పదని, ఉన్నతమైన భవిషత్ కోసం కలలు కనాలన్నారు. ప్రభుత్వ పరంగా యువతకు సహాయ సహకారాలు అందిం చేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాల లో భాగంగా స్థానిక అంబేద్కర్ భవనంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహించి గ్రూప్ డాన్స్, సాంగ్స్, సోలో డాన్స్, సాంగ్స్, ఫోటోగ్రఫీ, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి హన్మంత్‌రావు, యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వ మతాలకు సమాన ప్రాధాన్యం

-మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల

వికారాబాద్,డిసెంబర్ 23, ప్రభాతవార్త: అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. శని వారం వికారాబాద్ పట్టణంలోని బసంత్ ఫంక్షన్ హాల్లో తెలం గాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ సంబరా లకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు క్రిస్మస్ సోదర సోదరీ మణులకు క్రిస్మస్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. గత ఏడాది క్రిస్మస్ కిట్లు వెయ్యి మాత్రమే రావడం తో ఎవరికి సరిపోలేదని, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారా బాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. ఈసారి ఏకంగా 2,500 కిట్లు వచ్చేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్, జెడ్పి వైస్ చైర్మన్ బైండ్ల విజయ్‌కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, ఆర్డిఓ విజయకుమారి, కౌన్సిలర్లు మాలే గాయత్రి, దేవి, చందర్‌నాయక్, ప్రభాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మురళి, కమిషనర్ జాకీర్ అహ్మద్, కో ఆప్షన్ సభ్యులు ఎర్రవల్లి జాఫర్, ఎంపీపీ చంద్రకళ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి చీరను ఇస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది విజయవంతం

ఢిల్లీకి బయల్దేరిన వెళ్లిన రాష్ట్రపతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్23,ప్రభాతవార్తః

భారత రాష్ట్రపతి ద్రౌపధి ముర్ము శీతాకాల విడిది విజయవంతంగా జరి గింది.ఈ సందర్భంగా ఈ నెల 18న హైదరాబాద్ శీతాకాల విడిది కోసం భారత వాయుసేన ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయా నికి చేరుకున్న ఆమే పర్యటన శనివారంతో ముగిసింది.ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపధి ముర్ము శనివారం మేడ్చల్ మల్కాజిగిరి పరిధిలోని హకీంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడ భారత వాయుసేన ప్రత్యేక విమానంలో దేశ రాజదాని ఢిల్లీకి తిరిగి పయనమయ్యారు. రాష్ట్రపతి పర్యటన ముగియడంతో ఆమేకు వీడ్కోలు పలికేందుకు హకీం పేట విమానాశ్రయానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి,రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్‌రెడ్డి,రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమలిరెడ్డి వెంక ట్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి రవిగుప్తా, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాస్ మహంతి,జిల్లా కలెక్టర్ గౌతమ్,త్రివిధ దళాలకు చెందిన అధికారులు వీడ్కోలు పలికారు.

శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు

బాలాజీమాడ వీధుల్లో ఊరేగుతున్న శ్రీనివాసుడు

ఉత్తర ద్వారం నుంచి భక్తులకు స్వామివారి దర్శనం ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

కొడంగల్,డిసెంబర్ 23ప్రభాతవార్త

పేదల పెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలు గొందుతున్న శ్రీమహలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాల యంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పుర స్కరించుకొని ఆలయంలో భక్తుల సందడితో కికిటలాడింది. తిరుమల తిరుపతి దేవాలయంలో నిర్వ హించే మాదిగానే శాస్త్రోక్తంగా వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలతో ఆలయం లో ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించారు.అలాగే టీటీడీ ఆలయంలో మాదిరగానే ధనుర్మాస పూజలు ఆలయంలో వేకువ జామున సుప్రభాత సేవతో మొ దలుకొని ఉత్సవ మూర్తులకు విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ధనుర్మాస పూజల్లో భాగంగా శ్రీమాన్ ధరూరి శ్రీనివాసాచారి అద ్వర్యంలో తీరుప్పావై పారాయణం పఠనం చేశారు.నెలరోజుల పాటు నిర్వహించే ధనుర్మాస పూజల్లో స్వామి వారికి విశేష అలంకరణలతో అర్చక బృందం అధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆల యంలో ఉత్సవమూర్తులకు విశే అలకంకరణల మద్య పూజలు నిర్వహించిన అనంతరం శ్రీదేవి,భూదేవి సమేతంగా శ్రీవెంకటేశ్వర స్వామివారు పల్లకి సేవలో బాలాజీమాడ వీధుల్లో ఊరేగుతు భక్తులకు దర్శనభా గ్యం కల్పించారు.వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శనివారం ఆలయంలో ఉత్తర ద్వారం నుంచి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు.వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజలకు కొడంగల్‌తో పాటు తాండూర్,పరిగి, మహబుబ్‌నగర్,షోలాపూర్,యాద్గిర్,గుల్బార్గా తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం తో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారుమ్రోగుతు భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భం గా ఆలయ ధర్మకర్తలు మాట్లాడుతు ఈనెల 17నుంచి ప్రారంభమైన ధనుర్మాస పూజలు జనవరి 14 వరకు ధనుర్మాస పూజలు కొనసాగుతాయన్నారు.ఆలయంలో జనవరి 14న గోదాదేవి కళ్యాణోత్సవం,తిరుచ్చి ఉత్సవ ఊరేగింపు ఉంటుందన్నారు.15న శ్రీవారి తిరుచ్చి ఉత్సవం,16న పద్మావతి అమ్మవారికి అలంకార తిరుమంజనము వైభవంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు.ధనుర్మాస పూజల్లో భాగంగా భక్తుల గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.గోదాదేవి కళ్యాణోత్సవం జరుపబడుటకు భక్తులు రూ.1551 చెల్లించి తమ గోత్రనామాలతో ఆలయంలో సంప్రదించాలన్నారు.

కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతున్న ఫోరం సభ్యులు

కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

కొడంగల్,డిసెంబర్ 23ప్రభాతవార్త కొడంగల్ కేంద్రంగా రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కొడంగల్ తాలూకా డెవలప్‌మెంట్ ఫోరం (కేసీడీఎఫ్) సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం వారు విలేకరులతో మాట్లాడుతు కొడంగల్ నియోజ కవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిం చడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి వారు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు అన్ని అర్హతలు ఉన్న కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో పాటు తాండూరు, పరిగి ప్రాంతాల కు కూడా అనుకూలమైన కొడంగల్‌లో సబ్‌కోర్టును ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా ఫోరం సభ్యులు న్యాయవాదులు వకీల్ భీమయ్య, బస్వరాజ్, మురళినామోజీలతో పాటు దత్తుస్వామి తదితరులు ఉన్నారు.

గంజాయి నిర్మూలనకు సమిష్టిగా చర్యలు : తహసీల్దార్

కొడంగల్,డిసెంబర్ 23ప్రభాతవార్త నిషేదిత గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టిగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ బి.విజయ్‌కుమార్ అన్నారు.శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గంజాయి,నార్కోటిక్ డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల నిర్మూలపై పోలీసు,ఎక్సైజ్,ఎంపీడీఓ,విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పా టు చేసి గంజాయి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు,సలహాలు చేశారు.గంజాయి,మత్తు పదార్థాల పట్ల ప్రభుత్వం కఠిన వైఖరి అవలం బిస్తున్నదని, అందులో భాగంగా ఎట్టి పరిస్థితుల్లోను గంజాయి తదితర మత్తు పదార్థాల నిర్మూలన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. సీఐ రాములు,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,ఎంఈఓ రాంరెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ శివకుమార్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కొడంగల్ మండల పరిధిలో గల ప్రభుత్ వ భూములను గుర్తించేం దుకు గాను సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. పట్టణ శివారులోని సిద్దనొంపు సమీపంలో గల ప్రభుత్వ భూమిని తహశీల్దార్ విజయ్ కుమార్ పరిశీలించారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

చెంచుల జీవనోపాధి వసతులకల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 23 ప్రభాతవార్త : చెంచుల జీవనోపాధి కొరకు మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా సమీ కృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంతో సమావేశ మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి,అమన్‌గల్,కడ్తాల్ మండలాలకు సంబంధించిన ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లతో,సంబంధిత అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పిఎం జన్‌మన్) పథకం ద్వారా ఆమన్‌గల్, కడ్తాల్ మండలాల్లో నివాసముంటున్న చెంచులకు చేకూరేలా జీవన స్థితిగతుల పూర్తిస్థాయి వివరాలను సమర్పించా లని సంబంధిత అధికారులకు సూచించారు. పివిటిజిల కుటుంబాలు, ఆవాసా లను రహదారులు, టెలి కమ్యూనికేషన్లు, విద్యుత్, సురక్షిత గృహాలు వంటి ప్రాథమిక సౌకర్యాలతో అనుసంధానించే ప్రణాళిక రూపొందించాలని, ముఖ్యం గా చెంచు ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణల మెరుగైన లభ్యతసహా సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పిఎం జన్ మన్ పథకం గురించి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కనెక్టివిటి, విద్యుత్, సరఫరా, తాగునీరు, ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల, నైపుణ్యం సంస్క కేంద్రం వన్ ధన్ వికాస్ కేం ద్రం అంశాలపై సమగ్ర సర్వే చేపట్టి నివేదిక సమర్పించాలని సూచించారు. పిఎంజెఎవై చెంచు ప్రజల ఆరోగ్య రక్తహీనత వ్యాధి నిర్మూలన, క్షయ నిర్మూల న, వందశాతం రోగనిరోధక టీకాలు, పిఎం సురక్షిత మాతృత్వ యోజన, పిఎం మాతృ వందన యోజన, పిఎం పోషణ్,పిఎం జన్ ధన్ యోజన తదితరాలన్ని సంతృప్త స్థాయిలో అమలయ్యేలా అధికారులు కృషిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమం శాఖ అధికారి రామే శ్వరి దేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్, ఆమన్‌గల్, కడ్తాల్ మండలాల ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంకుశాపూర్‌లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 23, ప్రభాత వార్త: కేంద్ర ప్రభు త్వం పేద ప్రజల కొరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశా పూర్‌లో శనివారం భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన వికసి త్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీవన్ జ్యోతి భీమా యోజన పథకం కింద 436 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల భీమా పథకం వర్తి స్తుందని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష భీమాయోజన పథకం కింద 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదవశాత్తూ మరణిస్తే నామినీకి రెండు లక్షల రూపాయల భీమా లభిస్తుందని అన్నారు. అటల్ పెన్షన్ యోజన కింద 18 నుండి 40 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి వ్యక్తి ఈ పెన్షన్ పథకంలో చేరితే కనిష్టంగా వెయ్యి రూపాయల నుండి ఐదు వేల వరకు 60 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పెన్షన్ లభిస్తుందని అన్నారు. గరీబీ కల్యాణ్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. రైతుల కోరకు ఫైసల్ భీమా యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ యో జన, బేటీ బచావో బేటీ పడావో, ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ పథకం వంటి అమలు అవుతున్నాయని అన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎంపీటీసీ కె. శోభారాణి, మండల వ్యవసాయ అధికారి బానీత్, ఎంపీవో నందకిషోర్, ఏఈవో జగదీశ్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మల్లారెడ్డి, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కారు ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

కొత్తూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : కొత్తూర్ పురపాలికలోని వై జంక్షన్ వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంను కారు ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఇన్స్పెక్టర్ శంకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....శుక్రవారం రాత్రి 11:30గంటల సమయంలో కొత్తూర్ వై జంక్షన్ వద్ద ఇన్ముల్‌నర్వ గ్రామ పరిధిలో గల లైడ్ స్టోమ్ కంపెనీలో పనిచేసే వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఎలకిచర్ల గ్రామానికి చెందిన వెంకటేష్, అతని స్నేహితుడు సతీష్ బైక్ నెం.టీఎస్34జీ5435పై వెళ్తుండగా మహబూబ్‌నగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు నెం.కెఏ03ఎన్‌క్యూ7889 బైక్‌ను ఢీకొట్టగా వెంకటేష్‌కి బలమైన రక్తగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనుక కూర్చున సతీష్‌ను చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వెంకటేష్ తండ్రి నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ శంకర్‌రెడ్డి తెలిపారు.

ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మున్సిఫ్‌కోర్టు ప్రధమశ్రేణి న్యాయమూర్తి శ్రీరామ్

కొడంగల్,డిసెంబర్ 23ప్రభాతవార్త చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కొడంగల్ మున్సిఫ్‌కోర్టు ప్రధమశ్రేణి న్యాయమూర్తి శ్రీరామ్ అన్నారు.శనివారం కొడంగల్ మండలం లోని అన్నారం, టేకుల్‌కోడ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు హజరై మాట్లాడారు.చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడు నేరాల సంఖ్య తగ్గుతుందన్నారు.అనంతరం పలు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా న్యాయవాదు లు మాట్లాడుతు పలు చట్టాలపై వివరంగా వివరించారు. అనం తరం జాతీయరైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన రైతును న్యాయమూర్తి ఘనంగా సన్మానించి రైతుల ప్రాముఖ్యతలపై వివరించారు

కృత్రిమ మేధస్సు ఇతివృత్తంతో దేవుడు చేసిన బొమ్మ నాటక ప్రదర్శన

రవీంద్రభారతి, డిసెంబరు 23 ప్రభాతవార్త : ఆధునిక సాంకేతిక రంగంలో సృష్టికి ప్రతిసృష్టి చేసేస్థాయికి చేరుకున్న మానవుడు మనిషి గొంతును, ముఖాన్ని, ఆకారాన్ని కృత్రిమ మేధస్సు ద్వారా సృష్టిస్తున్న తరుణంలో ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ రస రంజని, హైదరాబాద్ రిపర్టరీ ప్రొడక్షన్స్ తెలుగు మొట్టమొదటి సారిగా ఈ ఇతివృత్తంతో దేవుడు చేసిన బొమ్మ నాటకాన్ని తెలుగులో 2002వ సంవత్సరంలోనే ప్రదర్శించి ఎన్నో అవార్డులు, రివార్డులు, విశేష ప్రశంసలు అందుకోవడంతోపాటు ఉత్తమ రచన, దర్శకత్వం, నటుడు, రంగాలంకరణ ...లలో నాలుగు నంది అవార్డులూ కైవసం చేసుకొని 2004లో జాతీయ నాటకోత్సవాల్లో సైతం ప్రదర్శించి బహుళాదరణ పొందింది. రస జ్ఞులైన రంగస్థల నాటక ప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకుల కోరికమేరకు రసరంజని రిపర్టరీ మనసును కదిలించే ఒక ప్రేమ కథ, మనసున్న ఒక రోబో కథ శ్రీశైలమూర్తి రచన, మోహన సేనాపతి దర్శకత్వంలో రూపొందిన దేవుడు చేసిన బొమ్మ నాటకాన్ని ఈ నెల 27 రాత్రి 6.30 గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రదర్శించనున్నట్లు, అధికసంఖ్యలో రంగస్థల నాటకప్రియులు, ఔత్సాహికులు విచ్చేసి నాటకాన్ని ఆసాంతం తిలకించి విజయవంతంచేసి కళాకారులను ప్రోత్సహించాలని రసరంజని కార్యవర్గం కోరింది.

టివిఆర్ మోడల్ హైస్కూల్‌లో జాతీయ రైతు దినోత్సవం

జీడిమెట్ల, డిసెంబర్ 23, ప్రభాతవార్త

టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూపకాలనీ నందు మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతదేశపు 5వ ప్రధాన మంత్రి భారతదేశపు రైతు విజేత గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ జన్మదినం సందర్భంగా కిసాన్ దివాస్ జరుపుకుంటారు. చౌదరి చరన్ సింగ్ నేతృత్వంలో అనేక ఉద్యమాల ద్వారా జమీందారీ చట్టం రద్దయి కౌలుదారి చట్టం ప్రవేశపెట్టబడింది. నాటి నుండి జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటారు. టివిఆర్ విద్యార్థులు రైతు కష్టాన్ని క్రమను పడించే విధానాన్ని నృత్య రూపకం ద్వారా చక్కగా వివరించారు. రైతు ఎప్పటికైనా రారాజు అని రైతు గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రదర్శనలు జరిగాయి. ఒక రైతుకు సామాన్యుడు అందించే ప్రోత్సాహం, ధైర్యం, రైతుకు మనోనిబ్బరం చేకూరుతుంది. కనుమరుగవుతున్న కాలగమనాన్ని మననం చేసుకున్నట్లు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

డివిజన్‌లో పర్యటించిన కొలను శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్, డిసెంబర్ 23, ప్రభాతవార్త

14వ డివిజన్ కాం గ్రెస్ పార్టీ కార్యకర్తల పిలుపుమేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి కాలనీలో పర్యటించారు. పలు కాలనీల నుంచి వచ్చిన ప్రజలు వారి వారి కాలనీలలో ఉన్న సమస్యలు, పలు డివిజన్‌ల కార్పొరేటర్ల నుంచి వారికి ఎదురైన సమస్యను పూర్తిగా వివరించారు. దీనిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీకి ప్రత్యక్షంగా వచ్చి సమస్యలపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తానని మాట ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది మరికొన్న రోజుల్లో రానున్న రోజుల్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కూడా కాంగ్రెస్ పార్టీ గెలుచుకుని మీ అందరి అభిమానంతో ముందుకు వెళతామని కాలనీ వాసులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు తెలియజేశారు. దీనికి ప్రతీ కాలనీవాసులు అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన కె.ఎం ప్రతాప్

పేట్ బషీరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త

నూతనంగా నియమితులైన రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.ఎం ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్‌గౌడ్, మేడ్చల్ మల్కాజగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాచనోల లక్ష్మీ, బిజిలి కృష్ణ, మహ మ్మద్ పాషా, మహమ్మద్ రసీద్, నక్క ప్రకాష్, మాద రమేష్, ఓం ప్రకాష్, ఉల్పి వెంకటేష్, జిట్టా రామేశ్వర్‌రెడ్డి, ఊరడి మల్లి కార్జున్, జిట్టా బలవంతరెడ్డి, కన్నా,రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

అక్బరుద్దీన్ దళితులు,బిసిలను అవమానిస్తే ఊరుకోం

-ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం

హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:

ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ దళితులు,బిసిలను అవమానించే విధంగా మాట్లాడున్నారని ఆయన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒవైసి సోదరులు తెలంగాణ ఉద్యమంలో ఎక్కడా లేరని వారు తెలంగాణలో ఉండికూడా తెలంగాణ గురించి ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. వీరు పాతబస్తీ ముస్లింలను బెదిరించి ఓట్లు వేయించుకుని వారిని వాడుకోవడం తప్పిస్తే వారికి చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్,బిజెపి,ఎంఐఎంలు ఒక్కటేనని అందుకే ఎంఐఎం అరాచకాలపై గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇలాంటి నేతలను ముస్లిం మతపెద్దలు కూడా నమ్మరన్నారు. అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యేలను అవనించిన అక్బరుద్దీన్ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి చర్యలు మళ్ళీ జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే దళితులు, బిసిలు, ముస్లింలకు అన్యాయం జరుగుతుందని కాంతం పేర్కొన్నారు.

తెలంగాణ హాకీ అధ్యక్షుడికి అభినందనలు..

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

తెలంగాణ హాకీ అధ్యక్షునిగా ఎన్నికైన కొండ విజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ క్రీడ అయిన హాకీ శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి కొండ విజయ్ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, మన ప్రాంతంలో హాకీ క్రీడాకారులకు గుర్తింపు వచ్చేలా కృషి చేయాలన్నారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. గచ్చిబౌలి బాలయోగి స్టేడియం, చందానగర్ పిజెఆర్ స్టేడియంలో హాకీ క్రీడకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కొండ విజయ్ ఎమ్మెల్యే గాంధీని కోరారు.

లేక్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డొంగతనం కేసు వివరాలను వెల్లడిస్తున్న డిసిపి శరత్‌చంద్ర పవర్,ఎసీపి రవికుమార్, ఎస్‌హెచ్ఓ డెబోరా

వైకుంఠ ఏకాదశి సందర్భంగా కిటకిటాలాడిన దేవాలయాలు

భక్తులతో కిటకిటలాడిన టిటిడి శ్రీవారి దేవాలయం

సైఫాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త:

లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శనివారం తెల్లవారు ఝాము నుంచి రాత్రి వేలాది మంది భక్తులతో కిటకిటలాడింది. వైకుంఠ ఏకాదశిమిని పురస్కరించుకుని శుక్రవారం అర్ధరాత్రి నుంచే భక్తులు క్యూలైన్‌లో నిలబడ్డారు. తెల్లవారు ఝామున 1 గంట నుంచి 3 గంటల వరకు శ్రీవారికి ధనుర్మాస కైంకర్యాలు , తొమాల, కొలువు, పంచాంగ శ్రవణం ఏకాంత సేవలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు 3.30 గంటల నుంచి సర్వదర్శనం ప్రారంభమైంది. చలిని సైతం లెక్కచేయకుండా భక్తులు క్యూలైన్‌లో నిలబడి వైకుంఠ ద్వారా దర్శనం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని దర్శించుకుని మహా ఆనందం పొందారు. దేవాలయం సిబ్బంది, పోలీసులు, వాలంటీర్లు భక్తులను కంట్రోల్ చేయడం కష్టమైంది. తెల్లారే సరికల్లా భక్తులు తండోప, తండోలుగా తరలి వచ్చారు. వృద్దులు, మహిళలు, పిల్లలు, యువతీ, యువకులు వచ్చేశారు. వైకుంఠ ఏకాదశిమిని పురస్కరించుకుని దేవాలయం సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా క్యూలైన్స్ ఏర్పాట్లు చేశారు. దేవాలయాన్ని పూల మాలలతో అందంగా అలంకరించారు. పచ్చని తోరణాలు కట్టారు. ద్వారానికి ముందు భాగంలో మండపాలను ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులు 'గోవింద, గోవింద' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దేవాలయం ప్రాంగణమంతా గోవింద నామాలతో మారుమ్రోగింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని టిటిడి నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీలు, శ్రీవారి లడ్డు ప్రసాదాల విక్రయిం జరిగింది. దేవాలయంలో శ్రీవారిని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, కుటుంబ సభ్యులు, పలువురు బిజెపి, కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా ఒక దశలో భక్తులు క్యూలైన్‌ను వదిలివేసి గుడి ముంగిటకు వచ్చారు. దీంతో క్యూ లైన్ కాస్తా ద్విచక్రవాహనాలకు పార్కింగ్‌గా మారింది.

కూకట్‌పల్లిలో..

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కూటక్‌పల్లిలోని పలు దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. వివేకానందనగర్‌లోని వేంక టేశ్వరస్వామి దేవాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కూకట్‌పల్లి నాయకులు, కార్యకర్తలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షల తెలిపారు. వేంకటేశ్వరుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. అనంతరం ఆలయ పూజారులు శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందించారు.

చార్మినార్‌లో..

పాతనగరంలోని పలు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో శనివారం శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. చార్మినార్ సమీపంలోని శ్రీ బాలాజీ మందిరం, చార్‌కమాన్ శ్రీ బాలాజీ మందిరం, లాల్‌దర్వాజ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర మందిరం, చేలాపుర, ఫత్తెదర్వాజలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలను నిర్వాహకులు ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. కాగా చార్మినార్ సమీపంలోని చౌక్ మైదాన్ ఖాన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే రాజాసింగ్, దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య, చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌తో పాటు పలు పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని బాలాజీ మందిరం ప్రధాన పూజారి శృంగారం రమణా చార్యులు, అర్చకులు శృంగారం ఆత్రేయ చార్యులు తెలిపారు. పాతబస్తీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిసి పోయాయి.

సికింద్రాబాద్‌లో... వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సీతాఫల్‌మండి నామాల గండులోని శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ప్రతియేడులాగే ఈయేడు కూడా ఆలయ సింటిల్ ట్రస్టీ నోముల ప్రకాశరావు ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తయారు చేశారు. తిరుమల తిరుపతిని పోలిన సెట్టింగ్‌లను ఏర్పాటు చేశారు. వేలాధిగా వచ్చే భక్తుల సౌకర్యార్థం నామాగుండు నుంచి సురేష్ థియేటర్ వరకు క్యూ విధానాన్ని ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజాము నుండే భక్తులు వేలాధిగా తరలి వచ్చారు. ఉత్తర ద్వారం స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కేవలం సికింద్రాబాద్ నియోజకవర్గం భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు.

ప్రత్యేక పూజలు...

వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని పరిసర ప్రాంతాలలో పల్లకీలో ఊరేగించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పలు వేశధారణలో కోలాటం లాంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజిమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, రామేశ్వర్‌గౌడ్, గుర్రం పవన్‌కుమార్ గౌడ్, సాదం బాల్‌రాజు యాదవ్, సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామలహేమ, నేతలు గరికపాటి చంద్రశేఖర్, నవీన్ ఇతర ప్రముఖులు స్వామివారి దర్శనం చేసుకున్నారు.

ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలి

- బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పరిశుభ్రతపై కూరగాయల వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర.

నార్సింగి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : ప్రజలందరూ స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించాలని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 19,20.వార్డులలో శానిటేషన్ సిబ్బందితో కలిసి కమీషనర్ పర్యటించారు. శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కాళీమందిర్ వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ యార్డును సందర్శించి, అక్కడున్న వ్యాపారులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చెత్త నిలువ ఉంటే అది మురిగి దోమలు, ఈగలు, ఆరోగ్యానికి హాని చేసే బ్యాక్టీరియాలు, వైరస్‌లను ఉత్పత్తి చేస్తుందని, ఎప్పటి చెత్తను అప్పుడే ఓ బుట్టలో వేసుకొని రిక్షాలలో వేయాలని సూచించారు. 20.వ,వార్డు కార్పొరేటర్ సాగర్‌గౌడ్ మాట్లాడుతూ వీధి విక్రయదారుల మార్కెట్ సమస్య, ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు, సిసి రోడ్డు సమస్యలు పరిష్కరించాలని కమీషనర్‌ను కోరారు. వీలైనంత త్వరగా మీ ఇబ్బందులు దూరం చేయిస్తామని కమీషనర్ కార్పొరేటర్ సాగర్‌గౌడ్‌కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్ జవాన్లు, ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల స్కూల్ ఫెయిర్

హైదరాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని భాష్యం లిటిల్ ఛామ్స్ ప్రిన్సిపల్ స్వాతి అన్నారు. శ్రీనివాస రామనుజన్ జన్మదినం సందర్భంగా విద్యార్థుల ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ఎడుకేషన్ ఎక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటికీ నుంచే విద్యతో పాటు ఇతర వైజ్ఞానిక అంశాలపై దృష్టిసారించాలన్నారు. అంతేకాకుండా వారికి ఆసక్తి ఉన్న విషయాలపై దృష్టిసారించడం ద్వారా వారు భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారన్నారు. చిన్నారుల ఎక్స్‌పో అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపల్ దుర్గాదేవి పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..

పేట్ బషీరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : వైకుంఠ ఏకాదశి సందర్భంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.ఎం ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ శ్రీ మహావిష్ణు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోసాలతో, రాష్ట్రం సుభిక్షం గా ఉండాలని వేడుకున్నానని అన్నారు ప్రతీ ఏటా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిరాట కంగా నిర్వహిస్తున్నందుకు అందులో గ్రామ ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ, యు వతకు భక్తి మార్గంలో నడిపిస్తున్నందుకు, భావితరాలకు మన సంస్కృతి, సాంప్రదా యాలను అందిస్తున్నందుకు యువనేస్తం పౌండేషన్ సభ్యులను ప్రతాప్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం పౌండేషన్ సభ్యులు జిట్టా రామేశ్వర్‌రెడ్డి, కన్నా, ఉల్సీ వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, రాజ్ ఠాకూర్, సునీల్, ఫణి, గౌరిష్, వినోద్, సూరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య సమస్యలపై "ప్రాశో"దృష్టి

-ఫౌండేషన్ చైర్మన్ గోవింద్ హరి



ఫౌండేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతినిధులు

హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:

ప్రజల ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేసి సానుకూలమైన ఆరోగ్యం, సామాజిక అభివృద్ధి ఫలితాలు సాధించడానికి ప్రజ్ఞాన్ సస్టైనబుల్ హెల్త్ అవుట్‌కమ్స్ ఫౌండేషన్ (ప్రశో)ని ఫౌండేషన్ ప్రారంభించినట్లు ఫౌండేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వానికి ఆరోగ్య సలహాదారుగా ఉన్న ఆర్.గోవింద్ హరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను తప్పుదారి పట్టించే సమాచారం, సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో ఆరోగ్యానికి సంబంధించిన నకిలీ వార్తలు పెద్దసమస్యగా మారాయన్నారు. ఈనేపథ్యంలో ఆరోగ్య మీడియా సహకార కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రశో భావించిందన్నారు. వ్యాధిని నివారించడానికి , ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి వ్యక్తిగత ,సమాజ చర్య కోసం వాస్తవ సమాచారం రోగికి అందించడం లక్ష్యంగా ఇది ఏర్పడిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన జెలాలెం టఫెస్సే, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ జగన్నాథం, డాక్టర్ రఘునాథ్, డాక్టర్ గోపీచంద్, భాస్కర్‌రావు, డాక్టర్ రామ్‌జీ సింగ్, రఘునాథ్, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

భర్తకు సేవలు చేయలేక గృహిణి అదృశ్యం

తార్నాక, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

అనారోగ్యంతో ఉన్న భర్తకు సేవలు చేయలేక ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై నరేష్ కథనం ప్రకారం. నాచారం సింగం చెరువు ప్రాంతానికి చెందిన శంకర్ భార్య ఆర్.లావణ్య అలియాస్ వరమ్మ(30)కు గత ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇదిలా ఉండగా ఆమె భర్త శంకర్ దీర్ఘకాలిక వ్యాదితో బాదపడుతుండటంతో ఆమెనే సేవలందిస్తోంది. సంవత్సరాలు గడుస్తున్నా ఆమె భర్తకు వ్యాది నయం కావడంలేదు. మరో వైపు లావణ్య తార్నాక ప్రాంతంలో ఇండ్లల్లో పాచిపని చేస్తూ జీవనం సాగిస్తుంది. దీంతో ఆమె సేవలు చేయలేక ఇబ్బందులు పడుతుంది. ఆమెను పనికోసం తార్నాకలో ఆమె భర్త వదిలిపెట్టి వెళ్లాడు. కాని బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. దీంతో శంకర్ ఆమె ఆచూకి కోసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

అదృశ్యమైన ఇద్దరు బాలికల కేసు సుఖాంతం

-క్షేమంగా ఇళ్ళకు తిరిగి వచ్చిన బాలికలు

సరూర్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం నుండి దాదాపు అర్ధరాత్రి వరకు తీవ్ర కలకలం రేకెత్తించిన ఇద్దరు బాలికల అదృశ్యం కేసు సుఖాంతం అయ్యింది. ఏడవ తరగతి చదువుతున్న వారికి పరీక్షల్లో మార్కులు తక్కువ రావడంతో భయాందోళనకు గురై పరస్పరం చర్చించుకొని ఎక్కడికైనా వెళ్లిపోవాలని నిర్ణయించుకొని కొన్ని గంటల పాటు బయట తిరిగి చివరకు ధైర్యం చాలక అర్ధరాత్రికి ముందు ఇళ్ళకు చేరుకున్నారు. అయితే అప్పటి వరకు వారి ఆచూకీ కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులు నానా హైరానా పడుతూ పలు ప్రాంతాల్లో వెదికి వేసారి చివరకు బాలికలు క్షేమంగా రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. రాచకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనంగా మారి పోలీసులను, సదరు బాలికల కుటుంబ సభ్యులను ఉరుకులు పరుగులు పెట్టించిన ఈ ఉదంతానికి సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. బాలాపూర్ చౌరస్తా సమీపంలోని ఎస్‌వి ఆసుపత్రికి చెందిన డాక్టర్ జ్యోతి, వెంకటేశ్వర కుమార్తె లక్ష్మీ ప్రణతి (11), బడంగ్‌పేట్ శ్రీ లక్ష్మీహిల్స్ కాలనీకి చెందిన మహదేవ్ ప్రసాద్ కూతరు సాన్వి దుర్గ (11)లు కంచన్‌బాగ్‌లోని బిపిడి ఎవి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నారు. అయితే వీరికి కొన్ని సబ్జెక్ట్‌లలో మార్కులు తక్కువ రావడంతో ఇంట్లో ఏమైనా అంటారనే భయంతో ఇద్దరూ చర్చించుకొని వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ట్యూషన్‌కని బయలు దేరిన సాన్వి దుర్గ బాలాపూర్ చౌరస్తా సమీపంలోని రాధిక ఆసుపత్రి వద్దకు వచ్చి స్కూటీపై అక్కడ ఉన్న ఓ వ్యక్తి ఫోన్ తీసుకొని లక్ష్మీ ప్రణతితో మాట్లాడింది. ఆ తర్వాత లక్ష్మీ ప్రణతి కనిపించకపోవడంతో ఆందోళన చెందిన డాక్టర్ జ్యోతి బాలిక కోసం వెదికింది. ఫలితం లేకపోవడంతో ఫోన్‌ను పరిశీలించి ఆ తర్వాత మీర్‌పేట్ పిఎస్‌లో ఫిర్యాదు చేసింది. అదే సమయంలో సాన్వి దుర్గ ట్యూషన్‌కు వెళ్ళలేదనే సమాచారం రావడంతో ఆందోళన చెందిన తండ్రి మహదేవ్ ప్రసాద్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఇద్దరు బాలికల అదృశ్యం వైరల్ కావడంతో పోలీసులు బాలికల కోసం గాలింపు చేపట్టారు. దాదాపు రాత్రి 11 గంటల సమయంలో ఇద్దరు బాలికలు వారి వారి ఇళ్ళకు వచ్చారని సమాచారం అందడంతో పోలీస్‌స్టేషన్‌లో ఉన్న బాలికల కుటుంబ సభ్యులు, బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. స్టేషన్‌కు సోదరునితో వచ్చిన బాలిక లక్ష్మీ ప్రణతిని పోలీసులు విచారించారు. అయితే మార్కులు తక్కువ రావడంతో భయపడి ఇంటి నుండి వెళ్ళామనీ అయితే తిరిగి ఇంటికి వెళ్ళాలని అనుకొని వచ్చేశామని పోలీసులకు తెలిపింది. దీంతో పోలీసులు బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చి తల్లి దండ్రులకు అప్పగించారు.

ప్రముఖ సినీ నేపధ్య గాయనీ గాయత్రి నారాయణన్‌కు 'సుస్వరమంజరి' బిరుదు ప్రధానం

చిక్కడపల్లి డిసెంబరు 23 ప్రభాతవార్త:

ప్రముఖ సినీనేపధ్య గాయనీ, పద్మశ్రీ వాణీజయరామ్ జీవిత సాఫల్య పురస్కారగ్రహీత గాయత్రి నారాయణన్‌కు 'సుస్వరమంజరి' బిరుదును అందించే కార్యక్రమం శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో శ్యామాగాయత్రి మ్యూజిక్ అకాడమి అధినేత్రి, ప్రముఖ గాయనీ చిల్లా శివపార్వతి, కార్యదర్శి చేపూరిలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. పారిశ్రామికవేత్త చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం హాజరై ఈ అవార్డును గాయత్రి నారాయణన్‌కు అందించి గౌరవించారు. సభను జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి ప్రారంభించగా విశిష్ట అతిథులుగా సినీనేపధ్యగాయనీమణులు శశికళాస్వామి, దివాకర్ల సురేఖామూర్తి, రావూరి మాధవి, చింతలపూడి త్రినాథరావు, నాదయోగ కో-ఫౌండర్ నడిమింటి గణపతి, 'బృందావనం' సుబ్రహ్మణ్యం, ప్రముఖ సినీనేపధ్య గాయకుడు సంతోష్, సుబ్బు మ్యూజిక్ అకాడమి అధినేత శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, బ్లడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిలా శివపార్వతి శిష్య బృందంచే సంగీత నృత్య ప్రదర్శనలు, సినీగీతా లాపన అద్భుతంగా సాగింది. శేషభట్టార్ ఆరోహి శరణ్యచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా ఎ.శాంతి, డి.మేఘన వ్యవహరించారు.

జీవో నెంబర్ 46ను తక్షణమే రద్ద

మొక్కలకు నీళ్లు పోస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు

సిడి తండా గ్రామపంచాయతీలో శ్రమదానం

నందిగామ డిసెంబరు23,ప్రభాతవార్త : నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండా గ్రామపంచాయతీలో శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. గ్రామపంచా యతీ ఆవరణలోని పూల మొక్కలకు కలుపు తీసి పాదులు తీసి మొక్కలకు నీళ్లు పోశారు.రకరకాల పూల మొక్కలతో పంచాయతీ ఆవరణంలో నిండి ఉండడంతో కార్యాలయానికి పనుల కోసం వచ్చే వారికి ఈ పూల మొక్కలు కనువిందు చేస్తున్నాయి. కారోబార్ జెట్టావత్ శ్రీను నాయక్,పంచాయతీ సిబ్బంది నరసింహులు, గురుస్వామి జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసిన నాయకులు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నందిగామ డిసెంబరు23,ప్రభాతవార్త : నందిగామ మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. నందిగామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏకుల అంజయ్య,ఏపూరి ఆనందం,నాగుల జగన్,తదితరులు ఎమ్మెల్యేను కలిసి ముక్కోటి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు

తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు

నందిగామ డిసెంబరు23,ప్రభాతవార్త : పరమ పవిత్ర ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం షాద్‌నగర్ నియోజకవర్గంకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ముక్కోటీ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రజలందరికి సకల శుభాలు కలగాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.తిరుమలలో శ్రీనివారిని దర్శించుకున్న వారిలో కాంగ్రెస్ నాయకులు మామిడి శ్యాంసుందర్ రెడ్డి,కాశీనాథ్ రెడ్డి,జిల్లెల బాల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ ముక్కోటీ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

మారుమూల గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

పీఎంఆర్ యువసేన నాయకుడు మహేందర్ రెడ్డి

బంట్వారం,డిసెంబర్ 23 (ప్రభాతవార్త) : కర్ణాటక సరిహద్దు గ్రామాలైన తొరుమామిడి, బస్వాపూర్, బొప్పునారం తదితర గ్రామాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని పీఎంఆర్ యువసేన నాయకుడు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ న ూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కర్ణాటక సరిహద్దులో ఉన్న బంట్వారం మండలంపై ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురైందన్నారు. విద్య, రోడ్లు పూర్తిగా అధ్వాన్నంగా తయారయ్యాయని వాపోయాడు. ఇదే కాక గ్రామాల్లో సరైన అభివృద్ధి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రతి గ్రామంలో మురుగు కాలువలు, సిసి రోడ్లు ఎంతగానో అవసరం ఉన్నాయని, ఇవేగాక వివిధ గ్రామాలకు లింకు రోడ్లు అత్యవసరంగా ఉన్నాయని చెప్పారు. గ్రామీణ, జిల్లా రహదారులు పూర్తిగా ధ్వంసమై వాహనాలు తిరగలేని పరిస్థితి నెలకొందని వ్యాక్యానించారు. ఇప్పగిైన ప్రభుత్వం స్పందించి, తగిన చొరవ తీసుకుని సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

అయోధ్య రాముల వారి స్పర్శ అక్షింతల వితరణ


అక్షింతల వితరణ ప్రచారం చేపట్టిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్

శంకర్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి శ్రీరామ మందిరం ఆవరణలో అయోధ్య రాముల వారి స్పర్శ అక్షింతలు ప్రతి గ్రామానికి వితరణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం జనజాగరణ జనవరి 1 నుంచి 15 వరకు అక్షింతలు, రాముల వారి ఫోటో, కరపత్రం పంపిణీ విధానాన్ని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జిల్లా ప్రచారక్ రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత విభాగ కో కన్వీనర్ దామోదర్‌రెడ్డి, జిల్లా సహకార వాహ నరసింహులు, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగనాథ్, ఖండ కార్యవాహ నాగిరెడ్డి, పురప్రముఖులు వై.ప్రకాష్, మాజీ సర్పంచ్, కవగుడం శ్రీనివాస్, నితిన్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, మిరియాల శ్రీనివాస్, ఏ.నరసింహారెడ్డి, మిరియాల కాశీనాథం, సి.కృష్ణారెడ్డి, మండల ప్రముఖులు, కరసేవకులు, భక్తులు, మాతృశక్తి కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని వేంకటేశ్వర ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న మున్సిపల్ వైస్‌పర్సన్ దంపతులు పావనిజంగయ్య యాదవ్

సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రత్నాలయ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి బారులు తీరిన భక్తులు

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 23, ప్రభాత వార్త: వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఘట్‌కేసర్ మండలంలోని ఆయా దేవాలయాలు భక్తుల రద్దీతో గోవిందనామ స్మరణతో మ్రారుమోగాయి. పోచారం మున్సిపల్‌లోని యంనంపేట్ శ్రీ రంగనాథ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తెల్లవారుజామున ఐదు గంటల నుండే భక్తులు బారులు తీరి స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నర్రె ధనలక్ష్మికాశయ్య, కాంగ్రెస్ నాయకులు కందుల కుమార్, నర్రె శ్రీశైలం, బొక్కా ప్రభాకర్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏదులాబాద్‌లోని శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. పోచారం మున్సిపల్ కమిషనర్ పి. వేమన రెడ్డి, ఆలయ ఈవో ఎల్. భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు పి. ప్రభాకర్ గౌడ్, సగ్గు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపాల్టిలో....

ఘట్‌కేసర్ మున్సి పాల్టి బాలాజీనగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు పోటెత్తారు. స్వామి వారిని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ దంపతులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులను అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పావని పాల్గొని భక్తులకు అన్నం వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సదానంద యోగేశ్వర్, నాయకులు ఎం. సత్తిరెడ్డి, ప్రవీణ్, శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు, డిసెంబర్23, ప్రభాతవార్త: ముక్కోటీ ఏకాదశి పర్వదినం పురష్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని వైష్ణవ ఆలయం శ్రీ వేంకటగిరి వేంకటేశ్వరస్వామి దేవాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి ఉత్తర ద్వారం నుండి భక్తులకు ఆలయంలోకి ప్రవేశం కల్పించగా, ఆలయ మండపం వద్ద ఉత్తరం వైపు పద్మావతి శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్‌లు కొలువుదీరి స్వామివారు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం ఇచ్చారు. ఏకాదశి పర్వ దినం సంధర్భంగా ప్రధాన పూజారి గూడా కృష్ణామాచార్యులు భక్తులకు కావలసిన వసతులు కల్పించారు. అభిషేకాలు, గోత్రనామాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కిటకిటలాడిన ఆలయాలు

షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా షాబాద్ మండలంలోని నాగర్‌గూడలో శ్రీకృష్ణదేవాలయం, షాబాద్‌లో శ్రీరామచంద్రస్వామి దేవాలయం, దైవాలగూడలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, సీతారాంపూర్‌లో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయాల్లోఉత్తర ద్వారా దర్శనానికి భక్తులు ఉదయం నుండే బారులు తీరారు. అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. శ్రీనివాస్‌చారి పంతులు, సర్పంచులు సుబ్రమణ్యేశ్వరరావీందర్, పాండురం గారెడ్డి, ఆయా గ్రామాల గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉత్తర ద్వార దర్శనం చేసుక్ను భక్తులు

చేవెళ్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త : శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో శనివారం పోటెత్తింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం 4 గంటల నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయ ఆవరణంలోని క్యూలైన్‌లలో నిల్చున్నారు. తెల్లవారే సరికి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. సాయంత్రం వరకు భక్తులు స్వామి వారిని దర్శించుకుంటూనే ఉన్నారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు.ఉత్తర ద్వారం చేసుకుంటే కోరిన మొక్కులు నెరవేరుతాయనే విశ్వాసం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచరణలతో అంగరంగ వైభవంగా స్వామి వారికి సుప్రభాత సేవలు, అర్చకులు అలంకరణలు అందుకున్నారు.

స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలో నిల్చున్న భక్తులు

రత్నాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు

శామీర్‌పేట,డిసెంబరు23,ప్రభాతవార్తః వైకుంఠ ఏకాదశి సందర్భంగా అలియాబాద్ గ్రామంలోని రత్నాలయం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.ఉదయం నుంచి క్యూ లైన్లలో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసర ప్రాంతం భక్తులతో పోటెత్తింది.తెల్లవారు ఝాము నుండి రత్నాలయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం నుండి భక్తులకు స్వామి వారి దర్శనం కలిగించారు.అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మేడ్చల్‌లో ఘనంగా వైకుంఠ ఏకాదశి

మేడ్చల్, డిసెంబర్ 23. ప్రభాతవార్త ఃి మేడ్చల్ మండలంలో శనివారం వైకుంఠ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రావల్‌కోల్ గ్రామ పరిధిలోని జయదర్శిని టౌన్‌షిప్‌లో గల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, ఘనపూర్ గ్రామ శివారులోని శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం ఇచ్చారు. పర్వదినం సందర్భంగా స్వామి వారిని భక్తులు ఉదయం నుంచే దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లడంతో ఆలయాలు కిక్కిరిసి పోయి కిటకిటలాడాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. అదే విదంగా మండలంలోని గౌడవెల్లి గ్రామంలో గల రామానుజ స్వామి దేవాలయంలో స్వామి వార్డు ఉత్తర ద్వారా దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వయించారు.

లక్ష్మీనృసింహ్మ స్వామి దేవాలయంలో..

కీసర,డిసెంబరు23,ప్రభాతవార్తఃి చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం హరినామస్మరణతో మారుమ్రోగింది. ఉదయం పంచామృత నవకలశాభిషేకం,తులసి లక్ష పుష్పార్చన సప్త హరతులు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది.ఆలయంలో స్వామి వారికి సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు.భక్తులు స్వామి వారి సప్త ద్వారాల ద్వారా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఉదయం నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో పొటెత్తారు.అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు దర్శించుకున్న ప్రతి ఒక్క భక్తులకు అందజేయడం జరిగింది.

స్వామి వారి సేవలో ప్రముఖులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్,మాజీ మంత్రి సినినటుడు బాబుమోహన్‌లు దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందజేశారు.

కొత్తూర్‌లో..

కొత్తూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అనంత పద్మనాభ సా ్వమి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు వివిధ ప్రాంతాల నుండి స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పాలకవర్గ చైర్మెన్ బెజవాడ అనితారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఆలయానికి భక్తులు తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో పోటెత్తారు. అనంతపద్మనాభ సా ్వమి ఆలయంలో ఉత్తరద్వారం నుంచి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. రవీంద్రనాథ్‌రెడ్డి, నందిగామ సుధాకర్,ఆలయ కమిటీ సభ్యులు రాధిక, మామిడి విజిత, మామిడి దామోదర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు మామిడి సుష్మ, బుర్యాపురం కవిత, మామిడి శ్రావణి, మామిడి మౌనిక, కావలి పద్మ, మామిడి కృష్ణా రెడ్డి, మల్లారెడ్డి, భక్తులు తదితరులు ఉన్నారు.

గౌడవెల్లి గ్రామంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వయిస్తున్న భక్తులు

లక్ష్మీనృసింహ్మ స్వామి ఆలయంలో సుదర్శన హోమం నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు

చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి వారిని దర్శించుకోవడానికి బారులు తీరిన భక్తులు

స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ కమిటీ చైర్మెన్

శ్రీరామజన్మభూమి అక్షింతల వితరణ

పరిగి, డిసెంబర్ 23, ప్రభాతవార్త: శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు పిలుపు మేరకు ఆర్ఎస్ఎస్ మరియు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీరామచంద్రమూర్తి అక్షింతలు శనివారం పరిగిలోని శివాలయానికి రావడం జరిగింది. పూజిత అక్షింతల కలశ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిగి శివాలయం నుంచి బహిర్ పేట్ హనుమాన్ దేవాలయానికి ఊరేగిం పుగా అక్షింతలను తీరుకురావడం జరిగింది. స్థానిక విశ్వహిందూ పరి షత్ సభ్యులు ప్రతి గ్రామానికి ప్రతిగడపకు శ్రీరామచంద్రమూర్తి అక్షింతలు చేరాలని నియోజకవర్గంలోని ఆయా గ్రామాల విశ్వహిం దూ పరిషత్ సభ్యులకు శ్రీరామజన్మభూమి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి, బిజెపి నాయకులు మారితి కిరణ్ బూనేటి వెన్న ఈశ్వరప్ప, పరిగి వైస్ ఎంపిపి సత్యనారాయణ ఆర్ఎస్ఎస్ మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

బైక్ ఢీకుని వ్యక్తి దుర్మరణం

పరిగి, డిసెంబర్ 23, ప్రభాతవార్త: బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పరిగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గడి సింగపూర్ గ్రామ శివారులో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. గడి సింగపూర్ గ్రామానికి చెందిన హరిజన్ చంద్రయ్య (58) తమ వ్యవసాయ పొలం నుంచి ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా వెనక వైపు నుంచి తిరుమలప్ప అనే వ్యక్తి బైక్‌పై అజాగ్రత్తగా అతివేగంతో వచ్చి వెనకవైపు నుంచి బలంగా ఢీకొన్నాడు. చంద్రయ్యకు బలమైన గాయాలు కాగా కుటుంబికులు చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుకుమారుడు హరిజన్ యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మోత్కుపల్లి గ్రామంలో మల్లన్న జాతర ఉత్సహాలు

కోట్‌పల్లి,డిసెంబరు,23 ప్రభాతవార్త: కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో శనివారం నాడు ఘనంగా మల్లన్న జాతర ఉత్సహాలో భాగంగా మల్లన్న స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో విగ్రహాలు ఉరేగించారు. ఉదయం యజ్ఞాలులో గ్రామస్థులు పెద్ద ఎత్తున్న మహిళలు, భక్తులు యువకులు,యజ్ఞాలలో పాల్గోన్నారు, ఈకార్యక్రమంలో గ్రామస్థులు గ్రామ పెద్దలు భక్తులు యువకులు, చిన్నారులు పాల్గోన్నారు,

ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్

షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ, ఎర్రోనిగూడ గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ భగవత్ గీతా చదవడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిని మనిషి మనిషిలా బతకడం నేర్పేదే భగవద్గీత అన్నారు. గీతను చదవడం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వసం కల్గుతుందన్నారు. జాతిపిత మహాత్మగాంధీ కూడా గీతను అనుసరించి అహింసా మార్గంలో దేశానికి స్వతంత్ర్యం తీసుకువచ్చాడని గుర్తు చేశాడు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, సర్పంచులు జంగయ్య, జయమ్మ,సుదర్శన్, ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి,రంగం శ్రీనివాస్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మాధవరెడ్డి, రాహుల్‌గుప్తా, పెంటారెడ్డి, గోపాల్, నర్సింలు, రాజేందర్‌రెడ్డి, రాఘురాంరెడ్డి, మాణిక్యం, శివ, మల్లారెడ్డి, ఆంజనేయులు, వెంకటయ్య,సంజీవ, సత్యం, బాల్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, కిషోర్‌నాయక్, రవీందర్‌నాయక్, గౌరి, కుమార్, నారాయణ, రాజలింగం, అంజయ్య, జనార్ధన్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, యాదయ్య, గోపాల్, ప్రవీణ్‌రెడ్డి, శంకర్, రమేష్,గురుస్వామి తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి డిసెంబరు23,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని మాధాయపల్లి గ్రామానికి చెందిన భూషమోని రాములు మరణించారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3వేల రూపాయలను సాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి రామస్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ,యాదయ్య, శేఖర్,భగవంతు, నిరంజన్, సత్యం గౌడ్,సుల్తాన్,చెన్నయ్య,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో : భూషమోని రాములు మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి 3వేల రూపాయలను సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బయ్య రవి కుమార్,యాదయ్య,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్,వార్డు సభ్యుడు ఎం.ఎల్లయ్య,నెహ్రూ బాబు,భాస్కర్,చంద్రమౌళి,ప్రభాకర్,చెన్నయ్య, పరశురాములు, సయ్యద్ గౌస్,సిహెచ్ లక్ష్మణ్,ఎండి.రహమత్,తదితరులు పాల్గొన్నారు.

నూతన వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రారంభం

మొయినాబాద్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని కనకమామిడిలో నూతనంగా భారీ స్థాయిలో నిర్మించిన వెంకటేశ్వరస్వామి ఆలయం ముక్కోటి ఏకాదశి రోజున శనివారం వైభవోపేతంగా ప్రారంభమైంది. ప్రముఖుల సమక్షంలో ఆలయ ప్రతిష్ట నిర్వహించి, అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్‌భరత్ సతీసమేతంగా పాల్గొన్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో భీమ్ భరత్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో అనేక ఒడిదుడు కులు ఎదుర్కొంటున్న మనిషి జీవితానికి ఊరటనిచ్చేది భగవంతుని కృప మాత్రమేనని అన్నారు. ఆలయ అర్చకులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేశారు.

ఎప్పటి లాగానే పార్టీ పటిష్టత కోసం పని చేయాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ధారూర్ డిసెంబరు23,ప్రభాతవార్త : గ్రామస్థాయి నాయకులందరూ ఎప్పటి లాగానే పార్టీ పటిష్టత కోసం పని చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నా రు.శనివారం మండల పరిధిలోని మున్నూర్ సోమారం గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన కుంగిపోవద్దని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ప్రజల మధ్యనే ఉండి కష్టసుఖాల్లో భాగస్వామి అవుతానని తెలిపారు.ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,రాములు,పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : షాబాద్ మండల కేంద్రంలోని మాంటీసోరి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు డ్యాన్స్‌లు చేస్తూ, పాటలు పాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ.... కులమతాలకతీతంగా పండుగలను జరుపుకోవాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ మహేష్‌యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుల దృశ్యం

ఉపాధ్యాయులకు సూచనలు

చౌడపూర్ డిసెంబరు23,ప్రభాతావర్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం శిక్షణ ఫౌండేషన్ ద్వారా ఉపాధ్యాయులకు వివిధ అంశాలపై శిక్షణ తరగతులను నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రేరణ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా చౌడపూర్ మండల పరిధిలోని ఉపాధ్యా యులకు ఆర్పిల సహకారంతో ఉపాధ్యాయులకు నాలుగు అంశాలైన ప్రేరణ,సామాజిక తరగతి గది,నిర్మాణాత్మక అభ్యాసనం,మూల్యాంకనంల గురించి ఉపాధ్యాయులకు శిక్షణను అందించారు.ఈ ట్రైనింగ్లో భాగంగా మండల విద్యాధికారి హమీద్ అహ్మద్,చౌడపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం తిమ్మ,శిక్షణ ఫౌండేషన్ డిస్టిక్ మేనేజర్ నాగరాజ్,ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు మెంటర్స్ మంజుల ,నవత,గంగయ్య,పాల్గొన్నారు.

కడ్తాల్‌లో ధ్యాన మహాసభ

ధ్యాన మహాసభలో మాట్లాడుతున్న పరిమళ పత్రీ

కడ్తాల్, డిసెంబరు 23 ప్రభాతవార్త : ప్రపంచంలోని చివరి వ్యక్తి కూడా శాఖాహారిగా మారే వరకు పిఎస్ఎస్ఎం పని చేస్తుందని బ్రహ్మర్షి సుభాష్‌పత్రిజీ చిన్న కూతురు, పిఎస్ఎస్ఎం గ్లోబల్ వ్యవస్థాపకురాలు పరిమళ పత్రీ అన్నారు. మనం శరీరం కాదు ఆత్మ అని ప్రతి ఒక్కరు ధ్యానం చేసి అనుభవపూర్వకంగా తెలుసుకోవాలని అన్నారు. ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ట్రస్టు చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కడ్తాల్ మండల పరిధిలోని అనుమసుపల్లి గ్రామ సమీపంలో ఉన్న మహేశ్వర పిరమిడ్‌లో జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలు మూడవ రోజు కన్నుల పండుగగా జరిగాయి. శనివారం ఉదయం 5గం.ల నుండి 8 గం.ల వరకు సంగీత వేణునాద గానంతో యోగ, ప్రాత:కాల ధ్యానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్టు చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ధ్యాన గురువు స్వర్ణమాల పత్రీ, ట్రస్టు సభ్యులు హనుమంతరాజు, సాంబశివరావు, శ్రీగోపాల్, రాంబాబు, హనుమంతరాజు, లక్ష్మి, మాధవి, బాలకృష్ణ, ఆనంద్, పిఎంసి డైరెక్టర్ నవకాం, ధ్యానులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశ్రాంత న్యాయమూర్తి సాంబశివరావు.

కేసులను పరిష్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు

చేవెళ్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త : ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో లోక్‌అదాలత్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మండలాల్లో కేసులు నమోదైన 220 మందికి రూ.5,21,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలలోపు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని,అలాంటి వారు పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సైదులు,ఎస్ఐ విఠల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రతి ఒక్కరం ఆదరించాలి: ఎంపీపీ

రాజీవ్ గృహకల్ప కాలనీలో జరిగిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 23, ప్రభాత వార్త: దివ్యాంగులను ప్రతి ఒక్కరం ఆదరించాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందని ఎంపీపీ బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో శనివారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ పాల్గొని వికలాంగులకు వైయస్ఆర్ ట్రస్టు ద్వారా టిఫిన్ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వికలాంగుల పట్ల ప్రేమ అనురాగం చూపాలని, చులకనగా మాట్లాడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలిం సెన్సార్ సభ్యురాలు హైమారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు మెట్టు బాల్‌రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, శివ నాయక్, బాబుకుమార్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్యను బోధించాలి : ఎంఈఓ

వూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త : ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్యను బోధించాలని మండల విద్యాధికారి హరిశ్చందర్ సూచించారు.ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా శనివారం వూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల మనస్థత్వాలను అర్థం చేసుకొని విద్యాబోధనచేస్తే మంచి ఫలితాలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలు మహేందర్‌రెడ్డి, అంజనేయులు,మహిపాల్,శిక్షణా ఫౌండేషన్ మెం టర్స్ రాములు,సిఆర్పిలు జంగయ్య,గాలయ్య,వివిధ గ్రామాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

మండల సర్వసభ్య సమవేశంలో ఎంపిపి గిరిధర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎంపిపి గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, బద్దకస్తం వహిస్తే బదిలీలు తప్ప వని ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రానున్న మూడుమాసాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు అధికారులు సహకరించాలన్నారు.ప్రజా ప్రతినిధుల సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఒక ఎకరం వరకు ఉన్న రైతులకు రైతు బంధు డబ్బులను వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమచేయడం జరిగిందని, మిగిలిన వారికి త్వరలోనే రైతు బంధును అందచేస్తామన్నారు. మొగుడంపల్లి పిహెచ్‌సి వైద్యులు సీతారామరాజు మాట్లాడుతూ పిహెచ్‌సి పరిధిలోని పలు గ్రామాలు జహీరాబాద్ మండలంలో ఉన్నాయని, ఫలితంగా చికిత్స నిమిత్తం మొగుడంపల్లికి వచ్చేందుకు ప్రజలు పాట్లు పడుతున్నారని గుర్తు చేశారు. జహీరాబాద్‌లో నూతన పిహెచ్‌సి ఏర్పాటుకు కృషి చేయాలని డాక్టర్ సభ దృష్టికి తెచ్చారు. కరోనాను ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేశామని డాక్టర్ వివరించారు. కాశీపూర్, మల్చల్మె గ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగలు ఎత్తుకుపోయారని, కొత్త ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని మల్చెల్మ సర్పంచ్ పాండురంగారెడ్డిరెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు వి రాములు పేర్కొన్నారు.

ఇరిగేషన్ ఏఈపై ఎంపిపి మండిపాటు...

మండలంలోని శేఖాపూర్, మల్చెల్మ గ్రామాల్లోని చెరువులను బాగు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇరిగేషన్ ఏఈ జానికి రామ్‌పై ఎంపిపి గిరిధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువుల తూములు, కట్టలు తెగిపోయి రైతులకు ఇబ్బందులు పడుతున్నారని గత సమావేశాల్లో సభ్యులు సభ దృష్టికి తెచ్చినా తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల మండిపడుతూ పనులు చేయకుంటే బదిలీ చేసుకుని వెళ్లిపోవాలని సలహా ఇచ్చారు. ఈ విషయమై ఎంపిపి సభలో నుంచే నీటి పారుదలశాఖ ఎస్సీతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను అధికారి దృష్టికి తీసుకుపోయారు. షేఖాపూర్, మల్చల్మె గ్రామాల్లో రెవిన్యూ అధికారులు అటవీ శాఖ అధికారులు ఉమ్మడి సర్వే చేయాలని గత సమావేశంలో కోరినా స్పందించడం లేదని విచారం వ్యక్తం చేశారు. జాయింట్ సర్వేకు తహసీల్దార్ తగు చర్యలు తీసుకోవాలని ఎంపిపి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు వి రాములు, జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, తహసీల్దార్ ఎస్ రవీందర్, ఎంపిడిఓ పి సుమతి, ఎంపిఓ మహేష్, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ నీలకంఠం

10 పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎంఇవో

పాపన్నపేట, డిసెంబరు23, ప్రభాతవార్త: రానున్న 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల విద్యాధికారి నీలకంఠం సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. 10 విద్యార్థులను గ్రూపుల వారిగా విభజించి గ్రతి లక్ష్యాలను సాధించాలన్నారు. పాఠశాలకు హాజరు కాని విద్యార్థులకై ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు లెసన్ ప్యాన్ రాయా లని, డైరీ నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మహేశ్వర్, యూసుఫ్‌పేట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతిదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ సంబరాలు

కొండపాక, డిసెంబర్ 23, ప్రభాతవార్త : విద్యార్థులు చిన్ననాటి నుండి మంచి అలవాట్లను నేర్చుకున్నట్లయితే జీవిఒతంలో ఉన్నతంగా ఎదుగుతారని ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శనివారం కుకునూరుపల్లిలోని ఒ ప్రైవేటు పాఠశాలలో క్రిస్మస వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రిస్మస్ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆట పాటలను తిలకించి ఎంఈఒ వారిని అభినందించారు. కార్యక్రమంలో పాదర్ విల్‌సన్, పోల్కంపల్లి నరేందర్, పాఠశాల కరస్పాండెంట్ సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

కొండపాక, డిసెంబర్ 23, ప్రభాతవార్త : మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటోలు నడిపి జీవించే వాళ్ళ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ప్రభుత్వం వారిని ఆర్థికంగా అదుకోవాలని శనివారం కుకునూరుపల్లి మండల ఆటో యూనియన్ అధ్యక్షుకు పేర్ల రమెష్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఇచ్చినమాట ప్రకారం ఉచిత ప్రయాణం కల్పించరన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో 5 లక్షల ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డునపడ్డాయని, వారు కుటుంబాలను పోషించుకోలేక ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్లు సైతం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని వివరించారు. ఆటోలు నడవక ఆర్థిక ఇబ్బందులు పడుతు భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆటోలు నడపే వారికి ప్రతి నెల రూ॥ 10 వేలు ఫించన్ రూపంలో చెల్లించి అదుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న ఆటో యూనియన్ నాయకులు

సిఎం చిత్ర పటం అందజేస్తున్న దృశ్యం

సిఎం చిత్ర పటం గ్రామ పంచాయతీకి అందజేత

నంగునూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రంగ అశోక్ గౌడ్ అధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని పంచాయతీ కార్యదర్శి అనిత, సర్పంచ్ కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాములు, ఐలయ్య, రఫిక్, మహేందర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సత్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

మిరుదొడ్డి, డిసెంబర్ 23, ప్రభాతవార్త: ఇటీవల దుబ్బాక శాసన సభ్యుడిగా గెలిచిన కొత్త ప్రభాకర్‌రెడ్డి మండల కేంద్రానికి తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా ఎంపిపి గజ్జల సాయిలు, జడ్పీటిసి లక్ష్మీలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే తహశీల్దార్ గోవర్ధన్,ఎంపిడిఓ రాజిరెడ్డి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. మిరుదొడ్డి జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి పూల బొకే అందించి అభినందించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు వీరేశం, కర్ణాకర్, నరేష్, మహేష్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అశ్రిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

పాపన్నపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త: మండలంలోని నాగ్సన్‌పల్లి గ్రామానికి చెందిన అశ్రిత ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దండెం సుశీల దుర్గయ్య, పార్శ నర్సింలు, ఇంద్రసేనారెడ్డి, దేవేందర్‌రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన పీఏసీఎస్ చైర్మన్

శివ్వంపేట, డిసెంబర్23 ప్రభాతవార్త: శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కరుణం రాజు, జ్యోతి దంపతుల కుమార్తె వివాహానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి శనివారం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు జగన్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్‌కుమార్‌ల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ పేదింటి కుటుంబాల్లో జరిగే వివాహాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారెడ్డి, మధు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు భూమలింగం, యాదగిరి, కుమార్, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఐజెయు అందోలు నూతన అధ్యక్షుడిగా ఆనంద్‌వర్ధన్

జోగిపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త: ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) అనుబంధంగా అందోలు జర్నలిస్టు యూనియన్ కార్యవర్గాన్ని శనివారం జోగిపేటలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి సమక్షంలో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి విరాహత్ ఆలి ఆదేశానుసారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటి అధ్యక్షులుగా పి.ఆనంద్‌వర్ధన్, ప్రధాన కార్యదర్శిగా అల్లె మహేష్, కోశాధికారిగా గొర్లకాడి కుమార్, ఉపాధ్యక్షులుగా డాకూరి రాజేష్, అర్షద్, సహాయ కార్యదర్శులుగా పతంగి అశోక్, ఎర్రారం సతీష్, దానంపల్లి సత్యం, ప్రచార కార్యదర్శిగా ఎలగోరి శివకుమార్, సంయుక్త కార్యదర్శులుగా న్యాగరి రాజు, మక్సూద్,ఉల్వలరాజు, లాయక్‌ఆలి, కార్యవర్గసభ్యులుగా వెంకటేశం, సంతోష్‌రావు మరో పదిమంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న పండిల్ల సర్పంచ్ రమేష్

పంటలకు కంపోస్టు ఎరువులు వాడాలి : సర్పంచ్

హుస్నాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త: రైతులు సాగుచేసే పంటలకు క్రిమిసంహారక మందుల బదులు కంపోస్టు ఎరువులు వాడాలని సర్పంచ్ తోడేటి రమేష్ అన్నారు. శనివారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని పండిల్ల గ్రామంలో గల రైతు వేదికలో దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట పొలాలలో క్రిమిసంహారక మందులు వాడడం వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించారు.దేశ్‌పాండే ఫౌండేషన్ వారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు రైతులకు కావాల్సిన వ్యవసాయ పనిముట్లు సైతం అందించడం సంతోషకరమైన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

క్రైస్తవులకు క్రిస్మన్ కానుకలు అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త: ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, ఆర్‌డిఓ కే వెంకారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రైస్తవులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఒకరి మతాలను ఒకరు గౌరవించుకంటూ కలిసి మెలసి పండగలు జరుపుకుంటే సమాజంలో శాంతి భద్రతలకు కొదవ ఉండదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పరంగా పేదలైన క్రైస్తవులకు క్రిస్మిస్ కానుకలను అందచేశారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, జడ్పీటిసి నాగిశెట్టి రాథోడ్, వినిలా నరేష్, ఎంపిపి ఉపాధ్యక్షులు రాములు, ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మచ్చేందర్, అల్లిపూర్ సెంట్రల్ చర్చ్ డిఎస జాన్‌వెస్లి, నాయకులు అనంత నవీన్, ఇజ్రాయిల్ బాబి, మాణిక్యమ్మ, శివప్ప, బండి మోహన్, ఆర్ నరసింహులు, పాస్టర్ రవికుమర్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ పాఠశాలలో...

హుస్నాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త : హుస్నాబాద్‌లోని నవ భారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు కరస్పాండెంట్ గంగరవేని రవి, డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భక్తిగీతాలకు నృత్యాలు చేశారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి సంతోషంగా ఉండాలని యేసుక్రీస్తు బలయ్యారని,ఆయన చూపిన శాంతి మార్గంలోనే విద్యార్థులు నడవాలన్నారు.అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినీష్‌కుమార్,పాఠవాల ఇంచార్జీ జయతో పాటు అధ్యాపకబృధం పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన చిన్నబోయిని శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ బిసిసెల్ మండల అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చిన్నబోయిని మల్లేష్, కృష్ణ, చెక్కల రమేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

మనూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు శనివారం దుప్పట్లు, స్వెటర్లు, క్యాపులను పంపిణీ చేశారు. వసతి గృహం వార్డెన్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో సాగిన పంపిణి కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా వాటిని చలి తీవ్రత అధికంగా ఉందని అందుకు విద్యార్థులు చల్లిని తట్టుకునేందుకు దుప్పట్లు, స్వెటర్లు, క్యాపులు పంపిణి చేసినట్లు వార్డెన్ రాజిరెడ్డి వివరించారు.

సంక్షేమ పథకాలను కొనసాగించాలి : ఎమ్మెల్యే

మిరుదొడ్డి, డిసెంబర్ 23, ప్రభాతవార్త : గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కొనసాగించాలని దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులతో పాటు ఇల్లు కూలిన బాధితులకు చెక్కులను అయన ఎంపిపి సాయిలు, జడ్పీటిసి లక్ష్మీ, పిఏసిఎస్ చైర్మన్ రాజలింగారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బక్కి వెంకటయ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలను చేపట్టిందని వాటిని కొనసాగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు వల్లాల సత్యనారాయణ, తోట అంజిరెడ్డి, పోలీసు రాజులు, రంగమైన రాములు,తుమ్మల బాలరాజు, కిష్టయ్య,నుతారి నర్సింలు, లక్ష్మీ, రాజిరెడ్డి, గొట్టం రాధాకృష్ణ, సాన యాదగిరి పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపల్‌లో క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ పావని

తహశీల్దార్ కార్యాలయంలో దుస్తులు పంపిణీ చేస్తున్న తహశీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్

శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లో క్రిస్మస్ వేడులను జరుపుకుంటున్న ఉపాధ్యాయులు

నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

ఘట్‌కేసర్, డిసెంబర్ 23, ప్రభాత వార్త: మైనారిటీలకు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదరిస్తుందని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్య యాదవ్ అన్నారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు ప్రభుత్వం అందజేసిన దుస్తులను శనివారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపాల్టిలో 200 మంది క్రైస్తవులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సిహెచ్. వెంకట్‌రెడ్డి, ఎస్. నాగజ్యోతి, కో ఆప్షన్ సభ్యులు బొట్టు అరుణ, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, చర్చి ఫాస్టర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపల్‌లో...

పోచారం మున్సిపల్‌లోని పదవ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకుడు బాలగోని వెంకటేశ్ గౌడ్ క్రిస్మస్ సందర్భంగా శనివారం క్రైస్తవులకు ప్రభుత్వం అందజేసిన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. క్రైస్తవ సోదరులు ప్రభుత్వం అందజేసిన నూతన వస్త్రాలను స్వీకరించి క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని కౌన్సిలర్ అన్నారు.

క్రిస్‌మస్ వేడుకలు ఎంతో పవిత్రమైనది

కోట్‌పల్లి,డిసెంబరు 23, ప్రభాతవార్త: కోట్‌పల్లి మండల కేంద్రంలో శనివారం నాడు ముందస్తు ఏసుక్రీస్తు జన్మదిన సంబరాల్లో భాగంగా మండల వ్యాప్తంగా ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి,తహశీల్దార్ ఆశాజ్యోతి, మండల సర్కిల్ ఇంచార్జీ పాస్టర్ దేవదాస్ చేతుల మీదిగా దుస్తులు పంపిణీ చేశారు.ఇందులో కోట్‌పల్లి, కరీంపూర్, జిన్న